క్లుప్తంగా

నేత్రవైద్య శిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న సిబ్బంది

చీపురుపల్లి: పట్టణంలోని మానవీయత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో మంగళ వారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిం చారు. గరివిడి లయన్స్ కంటి ఆస్పత్రి సిబ్బం ది శిబిరంలో 21 మందికి నేత్రపరీక్షలు చేసి, 9మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారని మానవీయత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థా పకుడు బి.వి.గోవిందరాజులు తెలిపారు. 9 మందికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు చేయించను న్నట్లు పేర్కొన్నారు.

యువత పాత్ర కీలకం



వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులతో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ గెలుపులో యువత కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. దత్తిరాజేరు మం డల యువజన విభాగం నాయకులతో గజప తిన గరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళ వారం ఆయన సమావేశం నిర్వహిం చారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఓటరుకు వివరించి, వారి మద్దతు కోరాల ని సూచించారు. గ్రామాల్లో యువకులతో సమా వేశం నిర్వహించిన అనంతరం మండలస్థాయి లో భారీ సమావేశం నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేయాలని మండల యువజన విభాగం నాయకుడు దత్తి చిరంజీవికి సూచించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

జామి: వైఎస్సార్‌సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం కుమరాం గ్రామంలోని శ్రీదేవి కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించ నున్నట్లు ఆపార్టీ మండల క న్వినర్ గొర్లె రవికు మార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బొత్స అప్పలన రస య్య, కడుబండి శ్రీనివాస రావు హాజరవు తారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, జేసీఎస్ కన్వినర్లు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

7న జంతుసంరక్షణ చట్టాలపై అవగాహన



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ తదితరులు

జామి: జంతు సంరక్షణ, అక్రమ రవాణా నియంత్రణ, తదితర చట్టాలపై ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద అవ గాహన సదస్సు నిర్వ హించనున్నామని ఏపీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ తెలిపారు. సంబంధిత వాల్‌పోస్ట ర్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సద స్సులో పలువురు న్యాయవాదులు చట్టాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. జిల్లాలోని జంతు సంక్షేమ కార్యకర్తలు, జీవ కారు ణ్యవాదులు హాజరు కావాలని కోరారు. ఏపీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్య వర్గసభ్యుడు కె.వి.ఆర్.సత్యనారాయణ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బోళ్ల రాజకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.సత్యవతి, పవన్‌కుమా ర్, కోట అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్ల స్టాక్ పాయింట్ పరిశీలన

గజపతినగరం: మండలంలోని ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు ఎన్నికల అనంతరం విద్యాకానుక కిట్లు పంపిణీ చేయనున్నామని సీఆర్పీ కె.రామసూరి రెడ్డి తెలిపారు. స్థానిక బాలుర హైస్కూల్‌లో విద్యాకానుక స్టాక్‌పా యింట్ గదిని మంగళవారం ఆయన పరిశీలిం చారు. త్వరలో విద్యాకానుక కిట్లు మండలానికి రానున్నాయని, వాటిని బాలుర హైస్కూల్‌లో భద్రపరచనున్నామని ఆయన చెప్పారు.

6 నుంచి సమ్మేటివ్-2 పరీక్షలు

గజపతినగరం: ప్రభుత్వ పాఠశాలల్లోని 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులకు ఈనెల 6వ తేదీ నుంచి సమ్మేటివ్-2 ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నా మని ఎంఈఓ-2 సాయిచక్రధర్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయానికి మంగళ వారం చేరుకున్న పరీక్ష పత్రాలను ఆయన పరిశీలించి, భద్రపరిచారు. పరీక్షల నిర్వహ ణకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. సీఆర్పీలు నారాయణరావు,రెడ్డి పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

వేపాడ: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థుల దస్తూరి మెరుగు పరిచే విధంగా హోమ్ వర్కు ఇవ్వా లని ఎంఈఓ బాలభాస్కరరావు ఉపాధ్యాయు లకు సూచించారు. మండలంలోని శింగరా యి ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యా యుల హాజరు రికార్డులు, మరుగుదొడ్లు, పెర టితోటను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి విద్యాసామ ర్థ్యాన్ని పరీక్షించారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

- సీఎం జగన్ పేదల పక్షపాతి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స సత్యనారాయణ



వల్లాపురంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, వేదికపై జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు

గుర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజల ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. మండలంలోని వల్లాపురంలో మంగళ వారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఈఐదేళ్లలో వల్లాపురం ప్రజలకు రూ.15 కోట్లు వివిధ పథకాల ద్వారా అందిం చామని చె ప్పారు. రూపాయి కూడా అవినీతి జరగ కుండా ప్రజలకు పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని, అలాంటి వారిని మళ్లీ గెలి పించుకోవాలని ప్రజలను కోరారు. పేదవాడు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావా లన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు అనుగుణంగా 99శాతం హామీలను నెరవే ర్చామని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో జరిగిన అభివృ ద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు గతంలో రూ.5 లక్షల వ్యయపరిమితి ఉంటే దాన్ని సీఎం జగన్ రూ.25 లక్షలకు పెంచారని చెప్పారు. పేదల కోసం పరితపించే నాయకుడుడి మళ్లీ అధికారంలోకి తీసు కురా వాల్సి న బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అవినీతి రహిత, సుపారిపాలన అందిస్తున్న ప్రభు త్వాన్ని పేదప్రజలే కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. టీడీపీ ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలను సైతం ప్రజలు పొందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సి వచ్చే దని గుర్తు చేశారు. వల్లాపురంలో ఎవరైనా భూము లు ఇస్తే వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించి గ్రామంలోని పేదలకు ఇళ్ల స్థలాలు అం దిస్తామని హామీ ఇచ్చారు.

టీడీపీ నాయకుల మాటలు నమ్మకండి

వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలు అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొనసా గాల్సిన అవ సరం ఉందన్నారు. ఎన్నికలు వస్తుండడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి బూటకపు హామీలు ఇస్తూ మోసం చేయాలని చూస్తారని, వారిని నమ్మ వద్దని అన్నారు. 2014లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని అమలు చేశా రో చెప్పాలని టీడీపీ నాయకులను ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు. చీపురుపల్లి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణ, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ పోటీ చేస్తున్నారని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వారిని గెలిపించాలని అభ్యర్థిం చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్య నారాయణరాజు, నాయకులు బొత్స సందీప్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసి నాయుడు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, నాయకులు శేషపు శ్రీరాములు, లెంక ప్రకాష్, ధర్మాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మనదే గెలుపే

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



రేగ గ్రామంలో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పేరు చెబితే సంక్షేమ పథకాలు, అభివృద్ధి గుర్తుకువస్తాయని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డు పేరు చెబితే కరువు, కాటకాలు గుర్తుకువస్తాయ ని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అ న్నారు. మండలంలోని రేగ, పెదిరెడ్లపాలెం,నీలకంఠాపురం గ్రామాల్లో మంగళ వారం రాత్రి ఆయన ఎ న్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ పథ కాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుం దన్నారు. విద్య,వైద్యరంగాల్లో సీ ఎం జగన్ విప్ల వాత్మక మార్పులు తీసుకువచ్చారని, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్ర జలకు చేరువ చేశారని చెప్పారు. అవినీతి రహిత, సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనే ము ఖ్యమంత్రి కావాలి స్సిన అవసరం ఉందన్నారు. ఫ్యా ను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, విశాఖప ట్నం ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎం.శ్రీనురాజు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, రేగ సర్పంచ్ రావాడ నీలకంఠం, ఎం పీటీసీ బొడ్డు గణపతి, భీమాళి సర్పంచ్ కొయ్యాన కృష్ణ, కళ్లేపల్లి సర్పంచ్ ముసలనాయుడు, పార్టీ నాయకులు దుంగ వెంకటరమణ, డేగల సాయిల క్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రేగలో ఎమ్మెల్యే కడుబండికి హారతులు పడుతున్న మహిళలు

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు



ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. విజయనగ రం-పాలకొండ ప్రధాన రహదారిని ఆనుకుని గరివిడి ఎస్‌డీఎస్ కళాశాలకు ఎదురుగా ప్రభుత్వ స్థలం ఉంది. ఇక్కడ సెంటు విలువ రూ.10 లక్షలు పైగా ధర పలుకుతోంది. విలువైన భూములు ఖాళీగా కనిపిస్తుండడంతో కొందరు ఆక్రమణదారు లు పాగా వేస్తున్నారు. ఇటీవల ఈరోడ్డును ఆనుకు ని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఆక్రమించి దుకాణాలు నిర్మించారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు అందడంతో రెండు రోజుల క్రితం రెవె న్యూ అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ రికా ర్డులను పరిశీలించి అది ప్రభుత్వ స్థలమని నిర్ధారిం చారు. ఇది ప్రభుత్వ భూమి అని, ఆక్రమించిన వారు శిక్షార్హులని బోర్డు ఏర్పాటు చేశారు. అక్రమం గా నిర్మించిన దుకాణాలను తొలగించాల్సి ఉంది.

పక్కాగా ఎన్నికల కోడ్ అమలు



ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: గ్రామాల్లో ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగు లపై ఉందని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సూచిం చారు. మండలంలోని గొట్లాం గ్రామ సచివాలయా న్ని మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డు లను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ ఏఓ డి.వెంకటరమణ ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులతో సర్పంచ్ శ్రీరామ్మూర్తి

గంట్యాడ: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని పెదమధుపాడ సర్పంచ్ కిలపర్తి శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని పెదమధుపాడ గ్రామంలో కోటమ్మతల్లి తీర్థం సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఉత్తరాంధ్ర కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్ర మంలో స్థానికులు గనివాడ సన్యాసి నాయుడు, పొటుపురెడ్డి వెంకటరావు తదితరు లు పాల్గొన్నారు.

కాలిపోయిన తోటల పరిశీలన



కాలిపోయిన తోటను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

వేపాడ: మండలంలోని శింగరాయి రెవెన్యూ లోని లేఅవుట్‌లో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన తోట లను ఆర్‌ఐ రామలక్ష్మి, వీఆర్‌ఓ సత్యవతి, అగ్నిమాపక శాఖ అధికారి మధీనా మంగళవారం పరిశీలిం చారు. శ్రీగం ధం, వేప తదితర మొక్కలు 350, డ్రిప్ పైపులు కాలిపోయినట్లు గుర్తిం చామని ఆర్‌ఐ తెలిపారు. సుమారు రూ.5 లక్షల ఆస్తిన ష్టం వాటిల్లినట్లు గుర్తించామని చెప్పారు. అలాగే బక్కునాయుడపేటలో కాలిపోయిన పశువులపాక, గడ్డివామును పరిశీలించి, సుమారు రూ. 60 వేలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేసినట్లు ఆర్‌ఐ తెలిపారు.

పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు

- బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క రికీ తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అర్ధన్నపా లెం గ్రా మ సమీపంలోని తన క్యాంపు ఆఫీస్‌లో మండల వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ సభ్యులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈసం దర్భంగా మాట్లాడు తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం,అభివృద్ధిని గడప గడపకూ వెళ్లి ప్రజలకు వివరించి,వారి మద్దతు కోరాలని బూత్ కమిటీ సభ్యులు, నాయకులకు సూచించారు. విశా ఖపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మి ని, రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా మంత్రి బొత్స సత్యనారాయ ణతో పాటు తాను అందుబాటులో ఉంటామని తెలిపా రు. రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్క ల నాయుడుబాబు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మండ ల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీ సీలు పాల్గొన్నారు.

సంక్షేమం పాలనను ఇంటింటికీ వివరిద్దాం



బొండపల్లి: రాచకిండాంలో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



గంట్యాడ: మదనాపురంలో నాయకులతో సమావేశమైన జెడ్పీటీసీ నరసింహమూర్తి, జైహింద్‌కుమార్



బొండపల్లి: ఎం.కొత్తవలసలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు జగదీశ్వరరావు

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, ఓటు అడగాలని ఎంపీపీ చల్లా చలం నాయుడు సూచించారు. రాచకిండాం, చామ లవలస గ్రామాల్లో నాయకులు,కార్యకర్తలతో మం గళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడు తూ పార్టీలు, కుల,మతాలక తీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిం చామని, గతంలో ఎన్నడూ లేని విధంగా మండలం లో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రజలను ఓటు అడి గే హక్కు మనకే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గజప తినగరం ఎమ్మెల్యేగా బొత్స అప్పలనరసయ్యను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు, జేసీఎస్ నియోజకవర్గ కన్వినర్ ఈదు బిల్లి కృష్ణ, జేసీఎస్ మండల కన్వినర్ పల్లి రఘు, నాయకులు చొక్కాకు నారాయణరావు, తాడ్డి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ వెళదాం..

బొండపల్లి: గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అందిం చిన పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివ రించి, పార్టీ విజయానికి యువత కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ యువ జన విభాగం మండల అధ్య క్షుడు బోడసింగి జగదీశ్వరరావు కోరారు. మండ లంలోని ఎం.కొత్తవలస, కొవ్వాడపేట,కొత్తపాలెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వ ర్యంలో మంగళవారం సమావేశాలు నిర్వహిం చారు. యువజన విభాగం నాయకులు బొడ్డు మాధవ్, దాసరి శివప్రసాద్, కర్రోతు మాధవ్, కిల పర్తి సుధాకర్, రాచికిండాం పీఏసీఎస్ చైర్మన్ గొల్లు సతీష్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం

గంట్యాడ: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్ కోరారు. మండలంలోని బోనంగి, మదనాపురం, తాటిపూడి, పెదమధుపాడ గ్రామాల్లో పార్టీ కార్యక ర్తల సమావేశాలను మంగళవారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వినర్ రామసూర్యం, నాయకులు ఎం.నారాయ ణమూర్తిరాజు, శ్రీరామ్మూర్తి, గనివాడ సన్యాసి నాయుడు, చంద్రశేఖర్, జగన్నాధం, రమణ పాల్గొ న్నారు.

సురక్ష వైద్యశిబిరాలను సద్వినియోగించుకోండి



బొండపల్లి: ఒంపల్లిలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు



వేపాడ: నల్లబిల్లి గ్రామంలోని శిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

బొండపల్లి: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి(డీఎంహె చ్‌ఓ) ఎస్.భాస్కరరావు సూచించారు. ఆరోగ్య సుర క్ష-2లో భాగంగా ఒంపల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని డీఎంహెచ్‌ఓ పరిశీలించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు బొండపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.స త్యనారాయణ, ఇతర వైద్య సిబ్బంది వివిధ వైద్యప రీక్షలు చేశారు. వైద్యసిబ్బందితో డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ రోగులకు అన్ని రకాల మందులను ఉచితంగా అందజేయాలని చెప్పారు. మెరు గైన వైద్యం, శస్త్రచికిత్సలు అవసమైన వారిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫార్సు చేయాలని, వీరు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునేలా చుడా ల్సిన బాధ్యత ఆశ కార్యకర్తలతో పాటు హెల్త్‌వెల్‌నె స్ కేంద్రాల వైద్య సిబ్బందిపై ఉందన్నారు. బీపీ, సుగర్ రోగులకు ప్రతి నెలా వైద్య పరీక్షలు చేసి మందులు అందించాలన్నారు. గర్భిణులు, బాలిం త ల్లో రక్తహీనత సమస్య ఉన్న వారిని గుర్తించి వారికి వైద్యసేవలు అందించాలని చెప్పారు.సీహె చ్‌ఓ రాజ్‌గోపాల్, హెల్త్ సూపర్ వైజర్ భాషా, హెల్త్ ఎడ్యుకేటర్ బి.విశ్వేశ్వరరావు,ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబిల్లిలో 407 మందికి వైద్యసేవలు

వేపాడ: మండలంలో నల్లబిల్లి గ్రామంలో వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి ఆధ్వర్యంలో మంగళ వారం ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్లు ధరణి, దివ్య, ఎస్.ఏ.చారి, ఆప్తాలమిక్ సీహెచ్ ఈశ్వరరావు శిబిరంలో 407 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితం గా మందులు అందజేశారు. ఎండల తీవ్రతకు వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ ఆంజనేయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



మెరకముడిదాం: గోపన్నవలసలో పలువురికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ



గజపతినగరం రూరల్ :కెంగువలో పార్టీలో చేరిన వారితో నాయకులు

మెరకముడిదాం: మండలంలోని గోపన్నవలస గ్రామంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ సమక్షంలో 15 కుటుంబాలు మంగళ వారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేశారు. గ్రామానికి చెందిన రెడ్డి శ్రీను, జమ్ము చిన్నయ్య, లోపింటి గణపతి, జమ్ము లక్ష్మయ్య, మారిడిబిల్లి అప్పలస్వామి, మారిడిబిల్లి గిట్టమ్మ, సత్తారు లక్ష్మునాయుడు, పోల వెంకటి, దూడె గురువులు, గురాన సూరి, బైరెడ్డి సీతారాం, చవక నరసయ్య, యాండ్రపు సీతారాంతో పాటు గొల్లలమర్రివలస గ్రామానికి చెందిన పైల సావిత్రి, పైల గణపతి కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరందరికీ మంత్రి బొత్స పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.ర మణరాజు, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, వైస్ ఎంపీపీ టి.హరిబాబు పప్పల కష్ణమూర్తి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు పాల్గొన్నారు.

కెంగువలో...

గజపతినగరం రూరల్: మండలంలోని కెంగువ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు సమక్షంలో 20 కుటుంబాలు మంగళవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో 2వ వార్డు మెంబర్ కొండల అక్కమ్మ, సూరి, సూరిబాబు, అప్పారావు, భద్రమ్మ, రాము, ఆదమ్మ, రాంబాబు, లోగిశ సత్యం, పెనుమజ్జి రాము, బూడి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు. స్థానిక సర్పంచ్ కొండల సూరప్పడు, ఎంపీటీసీ కొండల శ్రీను, వైస్ ప్రెసి డెంట్ రామకృష్ణ, నాయకులు లెంక గణేష్, బెల్లాన త్రినాథ్, సామంతులు పైడిరాజు తదితరులు పాల్గొ న్నారు.

వైభవంగా కోటమ్మ పండగ



శృంగవరపుకోట: కొట్టాంలో అమ్మవారి ఘటాల ఊరేగింపులో గ్రామస్తులు, పూజారి



బొండపల్లి: గొల్లుపాలెంలో కోలాటం ప్రదర్శన

శృంగవరపుకోట: మండలంలోని కొట్టాం గ్రామం లో కోటమ్మ తల్లి పండగను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి తొలేళ్ల ఉత్స వాన్ని నిర్వహించారు. రెండో రోజు మంగళ వారం గ్రామంలో ఘటాలు ఊరేగించారు. తర్వాత గ్రామ పెద్ద శానాపతి కోటరావు తదితరులు గద్దె ఇంట్లో అమ్మవారికి పూజలు చేశారు. బుధవారం సాయం త్రం గ్రామంలో సిరిమాను సంబ రం నిర్వహిస్తా రని గ్రామపెద్దలు తెలిపారు. పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.

గొల్లుపాలెంలో..

బొండపల్లి: మండలంలోని గొల్లుపాలెం గ్రామంలో కోటమ్మ తల్లి జాతరను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి గ్రామ స్తులు ఘటాల తో ఊరేగింపుగా చేరు కుని మొక్కులు చెల్లిం చుకున్నారు.

సంతానలక్ష్మి అమ్మవారి జాతర

చీపురుపల్లిరూరల్: చీపు రుపల్లి పట్టణంలో మూడు రోజులుగా నిర్వహించిన సంతాన లక్ష్మి అమ్మవారి జాతర మంగళవారంతో ముగిసింది. అమ్మ వారిని పట్టణంతో పాటు సమీప గ్రామా లకు చెందిన భక్తులు దర్శించుకుని మొక్కు లు చెల్లించుకున్నారు. నిర్వాహకులు పలు సాం స్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.